# ముఖ్యమంత్రి వచ్చాడు- రైతులగోడు విన్నాడు- అన్నిటికి అన్ని చెప్పాడు!

ముఖ్యమంత్రి వచ్చాడు; నోరులేని రైతాంగం నోరువిప్పి చెప్పుకున్నది చెవు లప్పగించి విన్నాడు; అన్నిటికీ ఆతికినట్లు అన్ని సమాధానాలూ యిచ్చాడు; చక్కా వెళ్ళాడు- ఇదీ 13 తేది రాత్రి నెల్లూరు టౌనుహాల్లో జరిగిన రైతు మహాసభ సారాంశం.

మూడవిరాష్ట్రే తరలివస్తున్నాడనేసరికి మన రైతాంగంలో ఆశ చిగురించినట్లుంది. తమ గోడు వెళ్ళబోసుకోడానికి, తమ గోడు విప్పి చెప్పుకోడానికి, తమకు నిత్యం జరుగుతున్న అన్యాయాల్ని మొర పెట్టుకోడానికి ఇది తగిన తరుణంగా భావించినట్లుంది. అవునుమరి; ఎన్నాళ్లని ఎవరికివాళ్ళు చిన్నచిన్నరాళ్ళు చిల్లర దేవుళ్ళకు మొక్కుకొంటారు చెప్పండి? ఇంతకాలం ఎంతో ఓపిగ్గా ఎవరి తిప్పలు వాళ్ళు పడ్డా; ఇక ఏదీ లాభంలేదని తేలిపోయింది. సమైక్యంగా, సంఘటితంగా విన్నవించుకుంటే ఏమైనా సత్ఫలితాలుం టాయేమోనని రైతాంగం ఆశించింది. కొత్తగా ఏర్పడిన 'నెల్లూరు డిస్ట్రిక్టు అగ్రికల్చరిస్ట్స్ అసోసియేషన్' (ఈ ఇంగ్లీషు పేరెందుకో?) రైతు సమస్యలకు ప్రాతినిధ్యం వహించడానికి పూనుకున్నది. ముఖ్యమంత్రి రాకను సద్వినియోగం చేసుకోడానికి యథాశక్తి ప్రయత్నించింది. రైతులను సమీకరించడమే విశేషంకదా ఈ రోజుల్లో. కొత్తకరువులోవున్న ఈ సంఘం 'ఫర్వాలేదే' అనిపించేట్టు రైతులను ప్రోగు చేయగల్గింది.

అంతేనా? బాధలు చెప్పుకోడానికి పెట్టిన సభ అయినా, షోకులేమీ తక్కువకానివ్వలేదు. టౌనుహాలును భగద్దగాయమానంగా అలంకరించారు; అట్టహాసంగా స్వాగత ద్వారాలు అమర్చారు; మంగళతూర్యాలతో ఆహ్వానించారు; వేదికను కళ్యాణమండపంగా పూలతో అలంకరించారు.

రాత్రి 10 గంటలకు శ్రీ జలగం వెంగళరావు వేంచేశారు. తిరుపతినుంచి హుటాహుటిన వచ్చి, అవతల గునుపాటివారి మృష్టాన్నభోజనం వేచివున్నా, ముందుగా రైతుసభకే వచ్చాడు!

## నెల్లూరు రైతుమహాసభ విశేషాలు

సభను స్పీకరు శ్రీ రేబాల దశరథ రామరెడ్డి అధ్యక్షించారు. రైతుసంఘ పక్షంగా శ్రీ నూకలపాటి వెంకారెడ్డి స్వాగతపత్రం; గూడూరు లాయరు శ్రీ వాకాటి సుబ్బారామరెడ్డి వినతిపత్రం చదివారు. స్వాగతపత్రంలో ఏముంటాయి? ఇంద్రుడివి, చంద్రుడివి, దేవేంద్రుడివి- ఇవేగదా! వినతిపత్రంలో పేర్కొనబడిన రైతుసమస్యలు క్లుప్తంగా ఇవి-

వ్యవసాయఖర్చులకు, ధాన్యంధరలకు పొంతన కుదరడంలేదు; గిట్టుబాటు కావడంలేదు కాబట్టి ధాన్యం ప్రొక్యూర్మెంటు ధర క్వింటాలుకు రు 100లు నిర్ణయించాలి. విద్యుచ్ఛక్తి టారిఫ్ తగ్గించాలి; మినిమంగ్యారంటీ రద్దుచెయ్యాలి. సీర్పు విషయంలో డిపార్టుమెంటు అశ్రద్ధకు రైతులు అపరాధం చెల్లించుకొంటున్నారు. పెనాల్టీలు కట్టలేక వేలవేల మోటార్లు మూలపడివున్నాయి వాటికి వెంటనే రీకనెక్షన్ యివ్వాలి.

ఐదెకరాలలోపు రైతుకు లెవీ మినహాయింపు యివ్వాలి దళారులనుండి రైతును తప్పించి, ప్రభుత్వమేనేరుగా ధాన్యం సేకరించాలి. కారణాసరవా ప్రాసిక్యూషన్ కేసులు ఉపసంహరించాలి.

అదనపుశిస్తులు రద్దుచెయ్యాలి మార్చి నెలారంభంలోనే శిస్తులు వసూళ్ళు చెయ్యకూడదు; అరెస్టు బెదిరింపులు మానాలి.

మైనరిరిగేషన్ పనులన్నీ వెంటనే పూర్తిచేయించాలి. సంగం, నెల్లూరు ఆనకట్టల కాల్వలు, భూములు మరమ్మత్తు చేయించాలి. కనిగిరి రిజర్వాయరుక్రింద పూర్వం బ్లాక్‌సిస్టంలో వుంచిన భూములన్నిటినీ ఇప్పటి లోకల్ సిస్టంలో చేర్పించాలి.

ఎరువుల ధరలు రైతుకు అందుబాటు అయ్యేట్లు చెయ్యాలి.

—ఇవి రైతులతరఫున విన్నవించుకొన్న కోర్కెలు.

తర్వాత రైతులపక్షంగా రైతుకాని రైతు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి, శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. ఆర్. ఎల్. రెడ్డిగారు రైతు కాకపోయినా, నిర్భయంగా నిర్మొహమాటంగా రైతుబాధలు వెల్లడించారు ఎలక్ట్రిసిటీవారు రైతులను దొంగలుగా చూస్తున్నారన్నారు; శిస్తులు కట్టకపోతే అరెస్టు చేస్తామనడం ఇదివరకెప్పుడూ లేదన్నారు; రైతాంగం నిరుత్సాహం నిస్పృహల్లో వున్నదన్నారు

రైతాంగం న్యాయమైన కోర్కెలం తీర్చండి; చట్టాల్లోని లోపాలు సవరించండి- అన్నాడు మేనూరి. భార్యాభర్తలకు వేర్వేరు గ్రామాల్లో భూములుంటే ఒకే యూనిట్‌గా లెక్కగట్టడం, మైనర్లకు భాగంలేకుండా చెయ్యడం, తగిన పరిహారం చెల్లించకపోవడం అన్యాయం అన్నాడు మేనూరి.

ముఖ్యమంత్రి రైతు సమస్యలనుగూర్చి

—కొరకు 7వ పేజీ

# అన్ని హంగులతో నెల్లూరుకు తిరుపతి కళ్యాణ మండపం

గునుపాటి రామచంద్రారెడ్డిగారి ఎం. ఎల్. సి. పదవి నెల్లూరుకు ఏమి చేసినా చేయకపోయినా టి. టి. డి. పాలకవర్గ సభ్యత్వం మాత్రం ఒక మంచి కళ్యాణమండపాన్ని సంపాదించి పెట్టింది. కళ్యాణమండపమేకాదు, దానికి మంచి ప్రదేశంలో రెండు ఎకరాల సువిశాల స్థలాన్ని కూడా చేకూర్చిపెట్టింది. అందుకు మొదటగా ఆయన్ను అభినందించాలి.

దర్గామిట్టలో ట్రంక్‌రోడ్డు ఆనుకొని, ఎస్ పి, రేబాల సుజాతమ్మ బంగళాల ముందువున్న ప్రదేశమే అది పాత డి ఆర్. ఓ శ్రీ హెచ్ కె బాబు మంజూరు చేసిపోయిన స్థలమది. అందులో శ్రీ వెంకటేశ్వరస్వామి పేర కళ్యాణమండపం నిర్మించడానికి తిరుపతి దేవస్థానంవారు 7 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి 'స్వర్ణహస్తాల' కొరకు ఇంతకాలం వేచివుండి, మొన్న 14తే పుదయం శ్రీ వెంగళరావుచేత పునాదిరాయి వేయించారు శ్రీ రామచంద్రారెడ్డి ఈ కళ్యాణమండపం అన్ని సౌకర్యాలతో అలరారుతుంది. నూరు అడుగుల పొడవు, యాభైఐదు అడుగుల వెడల్పుగల హాలు; భోజనశాల, వంటశాల, విడిదిగదులు, పెళ్ళికి, వంటకు కావలసిన ఇతరసామాను, సమాచార కేంద్రం- అన్నీవుంటాయి అందులో. టవున్‌హాలు మాదిరికాకుండా అందమైనతోట, కట్టుదిట్టమైన పరిపాలన వుంటాయి. ఇతరవాటితో పోల్చితే రార్జీలు కూడా తక్కువగా వుంటాయట. కార్లవారి పెళ్లిళ్లకు దివ్యమైన సౌకర్యం యిది. ఈ కళ్యాణమండపంలో పెండ్లి తిరుపతి స్వామి సాన్నిధ్యంలో పెళ్లంత పవిత్రమైనదనేమాట ఎవరైనా వదిలాకంటే, ఇక అందరూ అక్కడికే ఎగబడవచ్చు.

టౌనుకు కొంచం దూరమే అయినా బిడుదులు గిడుదులకు కూడా సౌకర్యం వుందికాబట్టి, దూరం లెక్కలోకిరాబోదు అదీగాక నెల్లూరు యిప్పుడు అటువైపే పెరుగుతున్నది. ఈ కళ్యాణమండపంవరకే కాన్నిదాటి బస్సు దావావు మైలుదూరానికి పైగా విస్తరించివున్నది. అదీగాక చుట్టూ మంచిపొరుగు ఎస్. పి., సుజాతమ్మ

—కొరవ 7 వ పేజీలో

### గునుపాటి కృషి.- ముఖ్యమంత్రి శంకుస్థాపన



# PRICES REDUCED
# and
# Extra 10% Special Discount
# For UGADI
upto **31—3—1976**
# Chellarams
**KAPU STREET - NELLORE**



Pilot

# పైలెట్ డీజలు ఆయిలు ఇంజను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది.
మిడిల్ ఈస్ట్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మనదేశానికి విదేశ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది.
వీటన్నిటికి కారణం:
పైలట్ ఇంజనుయొక్క పనితనం
శ్రమలేని,
నమ్మకమైన,
సుతిమెత్తని నడత.



6 HP 650 RPM
8 HP 850 RPM
10 HP 950 RPM

తయారుచేయువారు:—
మవాని ఇంజనీరింగు వర్క్సు
10, భక్తినగర్ స్టేషన్ ప్లాట్స్
రాజకోట్ (గుజరాత్) 360002
గ్రామ్స్: పైలట్   ఫోను: 25262 28538

డిస్ట్రిబ్యూటర్సు:-
M/s రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్,
సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు-1.
ఫోన్: 1594.



జిల్లా రైతుమహాసభలో వుపన్యసిస్తున్న ముఖ్యమంత్రి – ఎడమవైపు నిల్చున్నవారు సభానిర్వాహకుడు దువ్వూరు చంద్రశేఖరరెడ్డి; కుడివైపు ఆసీనులైనవారు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి.

# పెండ్లిండ్లు

## పెండ్లా? కంచి గరుడసేవా? రంగడి రథోత్సవమా?

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి కుమారుడు; దేశానికంతటికి సంబంధించి శ్రీరమురామయ్య సంజయ్‌గాంధీని "ఉదయ భాను" అన్నట్లు, నెల్లూరు టవునుకు సంబంధించి ఆ వుత్సాహ అన్వయించ తగిన యువకాంగ్రెసియుడు వివేకానంద కుమార్‌రెడ్డికి; దువ్వూరు స్వర్గీయ బిలుముడి వెంకురెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి హిమవతికి – 14 తేది వుదయం వి. ఆర్. కాలేజిలో వివాహమహోత్సవం జరిగింది.

ఆ జనప్రవాహాన్ని నెల్లూరులో ఈ వివేకరి యింతవరకు చూడలేదు. అది పెండ్లా? కంచి గరుడసేవా? లేక రంగడి రథోత్సవమా? అనిపించింది. ఆనంవారి పెండ్లి అందరి పెండ్లిండ్లవంటిదికాదు; అదిరాజాపేద అందరూ హాజరయ్యే వివాహంగా వుంటుంది. పదమూడు వద్దాలుగు మంది మంత్రులు వచ్చారు; స్పీకరు వచ్చాడు; ఇతర ముఖ్యులను లెక్కపెట్టలేము; అన్ని తరగతులవారు వేలసంఖ్యలో పోర్టెద్దారు. ఆ జనానికి ఆ ప్రదేశం చాలలేదు; కాలేజిగ్రౌండు అయితే సరిపోయివుండేది. పెళ్ళికార్డు మొదలు, పెళ్ళి ఏర్పాట్లవరకు ఆడంబరం కనపడలేదు. ప్రతి అడుగుకు స్వాగతం, పలకరింపు; మంత్రిగారు కూడా అన్ని గంటలసేపు నిలబడి వచ్చిన వారందరిని పలకరిస్తున్నారు. బ్రేక్‌ఫాస్టు అంత మందికి అంత క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం అసాధారణమైన విషయమే.

పెండ్లికొడుకు టెర్లిన్‌సూట్‌లో కాకుండా, తలపాగతో మెజస్టిక్‌గా ఆ వాహనంలో దిగడం విశేషం.

## వచ్చారు, దీవించారు!

'జమీన్‌రైతు' సీనియర్ మోస్టు ప్రెస్ వర్కరు, విశ్వాసపాత్రుడైన వ్యక్తి, కవి శ్రీ ఎ. ఎన్. గోవిందస్వామి కుమారుడు ఇందుకుమార్‌కు, అటకానితిప్ప వధువు లక్ష్మీబాయితో 12 తేది తిప్పరాజు వారి కళ్యాణసదనలో పెండ్లి ఆరవ సాంప్రదాయంలో చక్కగా జరిగింది. గోవిందస్వామి "రండి, దీవించండి" అని ఆహ్వానించాడు; అందరూ వచ్చారు, వధూవరులను నిండుగా దీవించారు!

## స్టేట్‌బ్యాంకి పెండ్లి

నెల్లూరు స్టేట్‌బ్యాంకి ఉద్యోగి, అందరికీ అనుకూలంగా అభిమానంగా నడచుకునే కొప్పుపతి శ్రీ గూడూరు సుబ్బారెడ్డికూతురు ఇంద్రసేనమ్మకు, వడాలిపల్లి – శ్రీ దాన గోవిందురెడ్డి కుమారుడు సుబ్బారెడ్డికి 12 తేది ధర్మరాజుస్వామి ఆలయంలో వివాహం జరిగింది.

## ఇసనాక వివాహం

ప్రాక్టీసు వదలి పారిశ్రామికుడైన న్యాయవాది, విజయలక్ష్మి ఇండస్ట్రీస్ – విజె ఎంటర్‌ప్రైజెస్ భాగస్వామి, సౌమ్యుడు, సహృదయుడు శ్రీ ఇసనాక కృష్ణారెడ్డి తనయుడు గంగారెడ్డికి; కాకుపల్లి శ్రీ వి. మస్తాన్‌రెడ్డి తనయ సౌభాగ్యవతి పుష్పవల్లికి 11 తేది పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం జరిగింది.

## ఇందుకూరుపేట పెండ్లి

అగ్రికల్చరల్ అమెరికా వల్లెల్లో పొలాల్లో తిరిగి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసిన ఇందుకూరుపేట రైతు; కోరమండల్ ఫెర్టిలైజర్స్ చీఫ్ ఇంజనీరు శ్రీ రఘునాథరావు సోదరుడు శ్రీ బొనల గడ్డ రామారావు పుత్రిక కృష్ణవేణికి; కావలితాలూకా కమ్మవారిపాలెం – శ్రీ తమ్మినేని వెంకటసుబ్బానాయుడు పుత్రుడు సుధాకరరావుకు 11 తేదీ ఇందుకూరుపేటలో సభున ఇంట వివాహం జరిగింది.

## సంగం పెండ్లి

సంగంవాసి, కోటు సోదరాగ్రజుడు శ్రీ కోటు వెంకటసుబ్బారెడ్డి కుమారుడు, నేత్రచికిత్సలో ఎం. డి. పట్టా పొందిన డాక్టర్ సుధాకరరెడ్డికి; నెల్లూరు శ్రీ డి. రాధాకృష్ణారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి వాయుసుతను 11 తేది నెల్లూరు టవున్ హాలులో పరిణయం జరిగింది.

## బుచ్చి వివాహం

బుచ్చి, శ్రీ బెజవాడ రామిరెడ్డి మనుమరాలు, శ్రీ పట్టాభిరామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి సుజనకు; విశాఖపట్నం శ్రీ మాదినేని రామకృష్ణారెడ్డి కుమారుడు శ్రీ గాంధీరెడ్డికి – 17 తేది వుదయం బుచ్చి గిరిజా టాకీస్‌లో వివాహం జరిగింది.

## కూకటివారి పెండ్లి

ఆలోచనాపరుడు, తొట్రుపాటులేని వివాదరహితుడైన యువకుడు శ్రీ కూకటి చంద్రశేఖరరెడ్డి కుమార్తె ప్రసన్నకు; మైకా వ్యాపారార్థం గిరిడీలోవున్న శ్రీ డి. కె. రెడ్డి కుమారుడు సతీశ్‌కు గత 20 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది.

మా శివారెడ్డి వ్రాసినట్లు 'జనము వెల్లువండి'!

---


## Information for the Interested

"OUR MOTOR CYCLES OF LATEST DESIGN

"C" Model YEZDI Oil King

&

YEZDI 'Road King'

Will be supplied to interested parties in India against remittances in foreign exchange"

for further details please contact us personally.


**MURALI AUTO AGENCIES**

DARGAMITTA — NELLORE-3.

Tel: 415.



## మీ ఇంటి కోడలుకు ఉగాది కానుక



బ్రాండు Vijey బీరువా

Phone : 1058
దొరకు చోటు
విజె ఎంటర్‌ప్రైజస్
నెం. 8, ఎ. సి. బిల్డింగ్స్
నెల్లూరు-1

Phone : 1013
దొరకు చోటు
విజయలక్ష్మి ఇండస్ట్రీస్
ఇండస్ట్రియల్ ఎస్టేట్
నెల్లూరు-4


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)